ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 14 జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# మారేడు పల్లి శివారులో రోడ్డు ప్రమాదం

## వ్యక్తి మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు,



**ఎండపల్లి, జులై 13, ప్రజా జ్యోతి** మండలంలోనీ మారేడుపల్లి గ్రామ శివారులోని రాజారాంపల్లి గోదావరిఖని రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మల్లయ్య తన భార్యను వ్యవసాయ పనుల కోసం పొలం వద్ద దింపి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా, ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మల్లయ్య తలకు తీవ్ర గాయాలు కాగా తక్షణమే స్థానికులు హుటాహుటిన



# రౌడీయిజానికి చెక్..

- అసాంఘిక శక్తులకు కోరుట్ల పోలీసుల వార్నింగ్..!
- రౌడీషీటర్లు, పోక్సో కేసు నిందితులకు కౌన్సెలింగ్
- మళ్లీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరిక
- గుండాయిజం, మహిళల వేధింపులు, బెదిరింపులు, భూ--డబ్బు వివాదాలపై ఉక్కుపాదం

కోరుట్ల, జూలై 13 ప్రజాజ్యోతి కోరుట్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల ఎస్ఐ ఎం. చిరంజీవి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ సమక్షంలో కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, అలాగే గతంలో మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుల నిందితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి

# చిదుగురి గోవర్ధన్ గౌడ్ ఫోన్లో పరామర్శించిన కేటీఆర్



ఎల్లారెడ్డిపేట జూలై 13(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన చిదిగోరు గోవర్ధన్ గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లుడు ఆకాష్ గౌడరెండు రోజుల క్రితం మహారాష్ట్ర లో శ్రీరాంపూర్ లో దారుణంగా హత్య చేసిన విషయాన్ని తెలిసిన వెంటనే భిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఫోన్లో పరామర్శించారు హత్య ఉదాంతాన్ని తెలుసుకొని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మనోబలం ఉండాలని గోవర్ధన్ గౌడ్ కి సూచించారు . మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## –జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
## –ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 ప్రజా జ్యోతి; అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి

# నులిపురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యానికి భరోసా

## – డీఎంహెచ్‌వో డా. వై. పవిత్ర



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 (ప్రజాజ్యోతి): పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో నులిపురుగుల నివారణ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా వైద్య డ ఆరోగ్య శాఖాధికారి డా. వై. పవిత్ర అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లాలోని టీజీఎంఆర్ఈఐఎస్ పాఠశాలలో నిర్వహించిన

# ఎల్‌నినోను అవకాశంగా మార్చుకుందాం..

-కూరగాయల సాగుతో రైతులకు అధిక ఆదాయం

– జిల్లా ఉద్యాన శాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై13 (ప్రజాజ్యోతి):** వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయల పంటలపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన ఒ పట్టు పరిశ్రమల అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ సూచించారు. పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో సోమవారం కూరగాయల సాగు చేస్తున్న రైతుల పొలాలను ఆయన సందర్శించి పంటల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశమున్నందున తక్కువ వ్యవధిలో దిగుబడి ఇచ్చే, తక్కువ నీటితో సాగు చేయగల కూరగాయల పంటలు రైతులకు లాభదాయకంగా ఉంటాయని తెలిపారు. తక్కువ సాంద్రతతో సాగు చేసే శాశ్వత పంట అయిన ఆయిల్‌పామ్ కూడా రైతులకు మంచి ప్రత్యామ్నాయమని పేర్కొన్నారు. చీకురాయి గ్రామానికి చెందిన రైతు చెలుకల రాజు 2.5 ఎకరాల్లో బెండ, అలసంద, సొరకాయ, ఆకుకూరలు సాగు చేసి మంచి ఆదాయం పొందుతున్నందుకు అభినందించారు. కూరగాయల సాగు ద్వారా ప్రతి కోతకు రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు ఆదాయం పొందే అవకాశముందని తెలిపారు. టమాట, వంకాయ, బెండ, అలసంద, గోరుచిక్కుడు, అనుములు, బీరకాయ, కాకరకాయ వంటి పంటల్లో 15 నుంచి 20 కోతల వరకు దిగుబడి పొందవచ్చని వివరించారు. రాష్ట్ర ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుకు నాణ్యమైన మొక్కలు, మల్చింగ్, శాశ్వత పందిళ్లు, గ్రీన్ షేడ్‌నెట్ తదితర అంశాలపై సబ్సిడీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కూరగాయల సాగును విస్తరించి అధిక ఆదాయం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి మహేష్, ఉద్యాన విస్తరణ అధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 ప్రజా జ్యోతి:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి తో కలిసి కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అంతర్గం మండలం గోలివాడ గ్రామానికి చెందిన కాంపల్లి పద్మ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 243 లో రెండు ఎకరాల ఒక్క గుంట భూమి ఉందని, తన భర్త మరణం అనంతరం ఆ భూమి తన పేరున విరాసిక్ పట్టా మార్పిడి జరిగిందని, ఈ భూమి ఆన్లైన్లో నమోదు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరం లక్ష్మీపురం కు చెందిన మినుగు పృధ్వీరాజ్ మున్సిపల్ అధికారులు అక్రమంగా తాము ఉంటున్న ఇండ్లని కూల్చేవేశారని దీనిపై సమగ్ర విచారణ జరిపి తమ కు న్యాయం చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలానికి చెందిన నూనె వెంకట నర్సయ్య తనకు బొమ్మ రెడ్డి గ్రామ శివారులో సర్వేనెంబర్ 168/1 లో 2 ఎకరాల 30 గుంటల భూమి ఉందని , తన భూముల కనిలను కొందరు తొలగించి తన భూమికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఇల్లంతకుంట జూలై 13(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ తుంకుంట శ్రీలత నరేందర్ రెడ్డి కుమారుడి కి గత నాలుగు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తుంకుంట సాయినాథ్ రెడ్డిని సోమవారం రోజు మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. సాయినాథ్ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వర్గాలను సూచించారు. ఏం ఎల్ ఏ తో ఇల్లంతకుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుంకుంట నరేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి లు ఉన్నారు



# చిదుగురి గోవర్ధన్ గౌడ్ ఫోన్లో పరామర్శించిన కేటీఆర్



**ఎల్లారెడ్డిపేట జూలై 13(ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి పేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన చిదిగోరు గోవర్ధన్ గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లుడు ఆకాష్ గౌడరెండు రోజుల క్రితం మహారాష్ట్ర లో శ్రీరాంపూర్ లో దారుణంగా హత్య చేసిన విషయాన్ని తెలిసిన వెంటనే భిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఫోన్లో పరామర్శించారు హత్య ఉదాంతాన్ని తెలుసుకొని తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ మనోబలం ఉండాలని గోవర్ధన్ గౌడ్ కి సూచించారు . మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు



**ఇల్లంతకుంట జూలై13 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పొత్తూర్ గ్రామంలో సోమవారం రోజు మధ్య మానేరు జలాశయం కింద ఉన్న వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను గ్రామ రైతులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా , బీఆర్ఎస్ నాయకుడు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, పొత్తూర్ గ్రామ వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయని ఆరోపించారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటిపోతుండటంతో గ్రామంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రతరమవుతున్నాయని తెలిపారు. అక్రమ ఇసుక తవ్వకాలను సంబంధిత అధికారులు వెంటనే నిలిపివేసి, వాగు పరిసరాలను పరిరక్షించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బండారి నరేష్, రైతులు, యువకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## పిల్లలందరికి నట్టల నివారణ మాత్రలు వేయించాలి



**ఇల్లంతకుంట జూలై 13 (ప్రజాజ్యోతి)** పిల్లలందరికీ నట్టల నివారణ మాత్రలు వేయించాలని వైద్యా ధికారిని జీవన జ్యోతి సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో సోమవారం నత్తల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల కడుపులో నట్టలు ఉండటం వల్ల ఆకలి మందగిస్తుందని, రక్తం తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. నట్టల నివారణ మాత్రలు వేసుకోవడం ద్వారా పిల్లలకు కడుపునొప్పి తగ్గుతుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, పీ హెచ్ ఎన్ విమల, హెచ్ ఇ ఓ వెంకటరమణ, హెల్త్ సూపర్వైజర్ జవహర్, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఏఎన్ఎంలు సుహాసిని, స్వప్న, ఆశా కార్య కర్తలు లక్ష్మీ, అనంతలక్ష్మి లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయం, కామన్ కు భూమి పూజ



పెద్దపల్లి ప్రతినిధి జులై 13 ప్రజా జ్యోతి: పెద్దపల్లి పట్టణంలోని, మినీ ట్యాంక్ బండ్, ఎల్లమ్మ చెరువు సమీపమున, శ్రీ కట్టమసమ్మ తల్లి ఆలయ, కమాన్ నిర్మాణానికి, పెద్దపల్లి పట్టణ, సాగర్ రోడ్డు చెందిన, దాత. దొడ్డుపల్లి మదనయ్య,?. 10,000/-వేలు, రూపాయలు అందించడం జరిగినది. వారికి ఆలయ కమిటీ సభ్యులు, ఘనంగా శాలువాతో సన్మానించి,, కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, గండు రంగయ్య, బుధ గడ్డ సంపత్, 12వ వార్డు కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం ప్రెసిడెంట్, బొడ్డుపల్లి రామ్మూర్తి, గుడికందుల శ్రీనివాస్, ముక్కెర రాజేశం, రాచమల్ల అంజయ్య, చంద్రగిరి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు రోజుల పాటు కూనారం రోడ్ గేటు మూసివేత




పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 ప్రజా జ్యోతి; పెద్దపల్లి రైల్వే యార్డు సమీపంలోని లెవల్ క్రాసింగ్ నెం.39 వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతుల పనుల కారణంగా జూలై 14 ఉదయం 6 గంటల నుంచి జూలై 19 సాయంత్రం 7 గంటల వరకు గేట్‌ను రోడ్డు రాకపోకలకు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ సమయంలో వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని సూచించారు. మరమ్మతుల వల్ల కలిగే అసౌకర్యానికి రైల్వే శాఖ విచారం వ్యక్తం చేసింది.

## ఆర్జీ-3 ఏరియాను సందర్శించిన రీజియన్ సేఫ్టీ జీఎం మల్లయ్య



రామగిరి, జూలై13 (ప్రజాజ్యోతి): సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ ఎం. మల్లయ్య సోమవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్‌ను జీఎం కార్యాలయంలో శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏరియాలో భద్రతా అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటీ జీఎం ఎం. రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఏరియా సర్వే అధికారి అప్సర్ పాషా, మేనేజర్ పి. శరవణన్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు నులిపురుగుల మాత్రలు అందించిన సర్పంచ్ అంజనేయులు



తిమ్మాపూర్,జూలై 13 ( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామం లో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు పాల్గొని పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఒక సంవత్సరం నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు ఆరోగ్యశాఖ మార్గదర్శకాల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ,పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన పిల్లలతోనే ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, కనపర్తి చంద్రశేఖర్ అంగన్వాడీ టీచర్లు ల్యాగల స్వరూప,నల్లాల రజిత,జివిఎం పద్మ, ఆశా కార్యకర్తలు, ఎలుక విజయలక్ష్మి, శ్వేత,కర్ర అరుణ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులానికి కేటాయించిన ప్రభుత్వ భూమికి స్టీలు ఫెన్సింగ్ వేయాలి

### - కలెక్టర్‌కు పేరెంట్స్ కమిటీ వినతి



పెద్దపల్లి ప్రతినిధి జులై 13 ప్రజాజ్యోతి; సుల్తానాబాద్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ బందెల రాజశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గురుకుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణం కోసం సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామ శివారులోని సర్వే నంబర్ 29లో ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినప్పటికీ, ప్రస్తుతం కొందరు వ్యక్తులు ఆ భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల తాత్కాలిక భవనంలో కొనసాగుతోందని, భవిష్యత్తులో విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేటాయించిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా తక్షణమే భూమి చుట్టూ స్టీలు ఫెన్సింగ్ లేదా రక్షణ కంచె ఏర్పాటు చేయాలని జిల్లా పాలనాధికారిని కోరారు. అలాగే గురుకుల పాఠశాలకు భూమి కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల ప్రతిని కూడా వినతిపత్రానికి జతచేసినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని పరిరక్షించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు లంక దాసరి భాస్కర్, ప్రధాన కార్యదర్శి గుండేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి పానుగంటి

# హెల్మెట్ ధరించండి.. రోడ్డు భద్రత పాటించండి

### - ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్

### -గాయత్రి కళాశాలలో ట్రాఫిక్ అవగాహన సదస్సు

పెద్దపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి): రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సోమవారం గాయత్రి డిగ్రీ & పీజీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, రోడ్డు పన్ను పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్, అతివేగ డ్రైవింగ్ చేయరాదని హెచ్చరించారు. ముందున్న వాహనాలను నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయకుండా ఎడమవైపు ప్రయాణిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. జీబ్రా క్రాసింగ్‌లు, పాఠశాలల పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో పాదచారులను గమనిస్తూ వాహనాలు నడపాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఉల్లంఘించరాదని విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థినులను ఉద్దేశించి తెలియని వ్యక్తులతో మొబైల్ ఫోన్లలో చాటింగ్ చేయడం, వ్యక్తిగత ఫొటోలు పంపించడం వంటి వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. అపరిచిత నంబర్ల నుంచి అనుమానాస్పద కాల్స్ లేదా సందేశాలు వచ్చినట్లయితే వెంటనే షీ టీమ్‌లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే. రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణతో పిల్లల ఆరోగ్యానికి భరోసా

### – డీఎంహెచ్‌వో డా. వై. పవిత్ర

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 13 (ప్రజాజ్యోతి):** పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో నులిపురుగుల నివారణ మాత్రలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా వైద్య ఢ ఆరోగ్య శాఖాధికారి డా. వై. పవిత్ర అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ) సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లాలోని టీజీఎంఆర్‌ఈఐఎస్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. డీ–వార్మింగ్ మాత్రలు రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను నివారించడంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలను తీసుకోవాలని సూచించారు. అనంతరం డా. వై. పవిత్ర పాఠశాలలోని తరగతి గదులు, భోజనశాల, వంటశాలను పరిశీలించి పరిశుభ్రత ప్రమాణాలను తనిఖీ చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశు



భ్రత పాటించడం, భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు పరిశుభ్రంగా ఉంచుకోవడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. పాఠశాల యాజమాన్యం పరిశు భ్రతను నిరంతరం కొనసాగిస్తూ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఢ ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీరాములు, పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారులు డా. కిరణ్ కుమార్, డా. సంజనీష్ కుమార్, వైద్యాధికారి డా. అతుల్య ఎస్. నాయర్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణపై అవగాహన పెంచాలి

.. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వై. పవిత్ర

..ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కరపత్రిక ఆవిష్కరించిన డీఎంహెచ్‌వో



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 13 (ప్రజాజ్యోతి):** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వై. పవిత్ర కరపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంత మైన తల్లి, ఆరోగ్యవంతమైన బిడ్డతోనే అభివృద్ధి చెందిన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్వత పద్ధతులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి వాటిని ఆచరించేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించిన డాక్టర్ మమత, సామాజిక ఆరోగ్య అధికారి బి. భరత్, పబ్లిక్ హెల్త్ నర్స్ మెరిసి ప్రమోద, ఆరోగ్య కార్యకర్త భాగ్య, ఆశా కార్యకర్త స్వర్ణలతలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. శ్రీరాములు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణతో పాటు అన్ని ఆరోగ్య కార్యక్రమాల్లోనూ ఉత్తమ సేవలు అందించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని అవార్డు గ్రహీతలకు సూచించారు. కార్యక్రమంలో మాతా శిశు సంక్షేమ అధికారి డా. లక్ష్మీ భవాని, డీపీహెచ్‌ఎన్‌ఓ దయామణి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ



**మేడిపల్లి జూలై 13 ప్రజా జ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. జగిత్యాల జిల్లా బీసీ అధ్యక్షులు బొంగోని మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అబ్జర్వర్ మారపల్లి మాధవి, జెండా పండుగ జిల్లా ఇన్‌చార్జి చర్లపల్లి అమర్ దీప్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల––కోరుట్ల నియోజకవర్గ అబ్జర్వర్ తాండ్ర శ్రీనివాసరావు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి వరద సతీష్ పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత విస్తరించి ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు నాయక్, నీలగిరి రాజేందర్‌రావు, గంభీర్‌పేట్ ఇన్‌చార్జి సురేష్, మల్లేష్ యాదవ్, వెంకటేష్ రావు, ఇంతియాజ్, శ్రీకర్ రావు, తిరుమల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నారాయణ, నరసయ్య, మహేష్ గౌడ్, భాను గౌడ్, రమేష్, వేణు, శ్రీను తదితర నాయకులు, మహిళా నాయకులు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాణీ స్కూల్లో చిన్నారులకు అల్బెండాజోల్ మాత్రల పంపిణీ




**రామగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి):** మండలంలోని వాణీ సెకండరీ స్కూల్లో సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులకు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చిందం మహేష్ చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నివారణ కీలకమని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా మందులు వేయించాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు చిన్నారులకు అల్బెండాజోల్ మాత్రలు అందజేసి, నులిపురుగుల నివారణ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజ నాలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు విజయ్, వాణి స్కూల్ పిటి తిరుపతి యాదవ్, అంగన్వాడీ, వాణీ స్కూల్ టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్

### – 19న న్యూఢిల్లీలో ప్రధానం

**కరీంనగర్, జూలై 13 (ప్రజాజ్యోతి )** రాష్ట్రంలో పాలు ఉత్పత్తి చేసే రైతుల సాధికారత కోసం చేసిన విశేష సేవలకు గుర్తింపుగా, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చలిమెడ రాజేశ్వరరావుకు యూఎస్‌ఏ మేరీల్యాండ్ స్టేట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. జూలై 19న న్యూఢిల్లీలోని లోధి రోడ్‌లో ఉన్న 'ఇండియా హ్యాబిటాట్ సెంటర్'లోని 'గుల్మోహర్'లో జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. వ్యవసాయ పట్టభద్రులైన రాజేశ్వరరావు పాడి పరిశ్రమ రంగంలోనూ, రైతుల సాధికారత దిశగానూ అవిశ్రాంత కృషి చేశారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అదనపు ఆదాయ వనరుగా చేపట్టేలా రైతులకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. రాజేశ్వరరావు నాయకత్వంలో కరీంనగర్ డెయిరీ అద్భుతమైన వృద్ధిని సాధించి, పాలు,పాల ఉత్పత్తుల సేకరణ, అమ్మకాల పరంగా తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచింది. మార్కెట్ పరిధిని విస్తరించడానికి,రైతుల ఆదాయాన్ని పెంచడానికి దోహదపడేలా ఆయన అనేక కొత్త ఉత్పత్తుల తయారీకి చర్యలు చేపట్టారు. ప్రస్తుతం లక్ష మందికి పైగా రైతులు కరీంనగర్ డెయిరీకి పాలను సరఫరా చేస్తున్నారుఈ ప్రాంతంలో పాల ఉత్పత్తిని పెంచేందుకు,రైతులు మరియు పాడి పశువుల సంక్షేమం కోసం అనేక



కార్యక్రమాలను ప్రారం భించడంలో రావు కీలక పాత్ర పోషించారు. 1971లో 12,000 లీటర్ల సామర్థ్యంతో ప్రారంభమైన డెయిరీ, నేడు తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని మెగా డెయిరీ కేంద్రంతో కలిపి 3 లక్షల లీటర్లకు పై గా సామర్థ్యానికి విస్తరించింది. 2020లో 'ఉత్తమ మధ్య తరహా సంస్థగా 'ఇండియా డెయిరీ అవార్డు', 2019లో డెయిరీ రంగంలో 'ఉత్తమ రిటైలర్'గా 'ది హన్స్ ఇండియా అవార్డు', 2018లో దేశంలోనే 'ఉత్తమ నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తుల'కు గాను 'ఇండియన్ అగ్రికల్చర్ అవార్డు', 2017లో 'ఉత్తమ పారిశ్రామికవేత్త'గా కరీంనగర్ లయన్స్ క్లబ్ అవార్డు, 2014లో 'ఉత్తమ సామాజిక సేవ'కు గాను ఒంగోలులోని ఆచార్య ఎన్. జి. రంగా కిసాన్ సంస్థ అవార్డు, 2016లో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి 'ఉత్తమ రైతు' అవార్డు, 2010లో 'ఉత్తమ సేవల' విభాగంలో 'డాక్టర్ సి. కృష్ణారావు అవార్డు'లను రాజేశ్వరరావు అందుకున్నారు.

# 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని వినతి



రామగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి) : మండలంలోని ఆదివారంపేట గ్రామానికి చెందిన హరిజన ఎస్సీ చిన్నకారు రైతులు, మాజీ జెడ్పీటీసీ మేడం భారతి వరప్రసాద్ ఆధ్వర్యంలో మంథని విద్యుత్ డివిజన్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) ప్రభాకర్‌ను కలిసి పలు విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సోమవారం మంథని సబ్ డివిజన్లోని విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణిలో ఈ మేరకు డీఈ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామ శివారులోని తమ వ్యవసాయ భూములకు గత 35 సంవత్సరాలుగా విద్యుత్ సౌకర్యం లేక సాగు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని 40 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. అలాగే ఆదివారంపేట వ్యవసాయ మోటార్లకు సరఫరా అయ్యే విద్యుత్ గంటగంటకూ ట్రిప్ అవుతుండటంతో పంటలకు నీరందించడం కష్టంగా మారిందని, ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో రైతులు నష్టపోతున్నారని వివరించారు. రామయ్యపల్లి సబ్‌స్టేషన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, సాధ్యం కాకపోతే బేగంపేట సబ్‌స్టేషన్‌కు అనుసంధానం చేసి నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డీఈ ప్రభాకర్ సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు మైదం వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతల శ్రీనివాస్‌రెడ్డి, కన్నూరి అంకుశ్, దుర్గయ్య, శంకరయ్య, రాజయ్య, ఓదెలు, పర్వతాలు, ఇల్లందుల సది తదితర రైతులు పాల్గొన్నారు.

## వర్షాభవ పరిస్తితులకు అనుగుణంగా రైతులు పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలి ఏ ఓ



ఇల్లంతకుంట జూలై 13 (ప్రజజ్యోతి) ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను రైతులు పంటల మార్పిడి విధానాన్ని అనుసరించడం ద్వారా అధిగమించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ తెలిపారు సోమవారం అనంతారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతుల అవగాహన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, తగినంత వర్షపాతం లేకపోవడం వల్ల వ్యవసాయానికి అవసరమైన నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో రైతులు అధైర్యపడకుండా తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకుని పంటల మార్పిడి (జతీశీజూ ఱఆఱజవతీంఱటఱఎఱశీఅ) విధానాన్ని పాటించాలని సూచించారు .వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శా ఖ సూచనల మేరకు పంటల సాగు చేపడితే నష్టాలను తగ్గించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ూజుూ) రవళి, గ్రామ కార్యదర్శి మారుతి, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో శైలజారాణి



రామగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి) : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను రామగిరి ఎంపీడీవో శైలజారాణి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల హాజరు నమోదును, స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వంటగది, స్టాక్‌రూమ్‌ను తనిఖీ చేసి ఆహార పదార్థాల నిల్వ విధానం, పరిశుభ్రత, భోజనాల తయారీ విధానాన్ని పరిశీలించారు. గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించవద్దని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహార భోజనాన్ని విద్యార్థినులకు అందించాలని సూచించారు. అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి విద్య, వసతి, ఆహారం, ఆరోగ్యం తదితర అంశాలపై వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఈగలు, దోమలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వంటగది, భోజనశాలను ప్రతిరోజూ భోజనం అనంతరం ఫినాయిల్ లేదా డెట్టాల్‌తో శుభ్రపరిచి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థినులకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లల్లో పేగు నులిపురుగుల నివారణ, పోషకాహార లోపం తగ్గించడం, ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఈ మందు ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శైలజారాణి, వైద్యాధికారి డా. ప్రదీప్, సర్పంచ్ చిందం మహేష్, హెల్త్ సూపర్వైజర్‌తో పాటు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు రూ.12.25 లక్షల విలువైన ఐదు ఎల్‌వోసీల మంజూరు..

## – బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


CHIEF MINISTER'S OFFICE

వేములవాడ,జులై,13:ప్రజాజ్యోతి. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒకే రోజు మొత్తం రూ. 12 లక్షల 25 వేల విలువైన ఐదు ఎల్‌వోసీలను (ఎల్ ఓ సీ ) మంజూరు చేయించి బాధిత కుటుంబాలకు ఊరట కల్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మాసం ప్రశాంత్ తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంటనే విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు చేపట్టడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 4 లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. అదేవిధంగా గాంధీనగర్‌కు చెందిన కూరగాయల అనితకు రూ. 3 లక్షలు, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తుర్తి గ్రామానికి చెందిన బోయినీ అంజయ్యకు రూ. 2.50 లక్షలు, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన సింగారపు రాజశేఖర్‌కు రూ. 2 లక్షలు, సిరిసిల్ల పట్టణానికి చెందిన నక్క జోయెల్‌కు రూ. 75 వేల విలువైన ఎల్‌వోసీలను వైద్య చికిత్స కోసం మంజూరు చేయించారు. ప్రభుత్వ సహాయం సకాలంలో అందడంతో బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. తమకు అండగా నిలిచి వైద్య చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో వెంటనే స్పందిస్తూ, పేదల వైద్య అవసరాలకు ప్రభుత్వం తరఫున సహాయం అందించే విషయంలో ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు..

# పల్లిమక్త ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల నివారణ మాత్రాలు పంపిణీ

## – సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్



కొనరావుపేట, జూలై.13(ప్రజాజ్యోతి)కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసి వాటిని సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్, సమక్షంలో వైద్య సిబ్బంది వేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు నులిపురుగుల నివారణ వ్యక్తిగత ,పరిశుభ్రత ,ఆరోగ్య సంరక్షణపై, అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నులి పురుగులవల్ల పిల్లల్లో రక్తహీనత పోషకాహార లోపం ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా: చిరంజీవి, ఎఎన్ఎం కవిత, ఆశా వర్కర్ కనకలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శంకరపట్నం మండలంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఉపసర్పంచ్ విజయ్ కుమార్ గులాబీ కండువా కప్పి స్వాగతం,



శంకరపట్నం జూలై 13 (ప్రజాజ్యోతి) శంకరపట్నం: బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన శంకరపట్నం ఉపసర్పంచ్ బలోపేతంలో భాగంగా మండలంలోని గ్రామ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శంకరపట్నం మండల బిఆర్ఎస్ నాయకుడు ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ గులాబీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన ఉపసర్పంచ్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ గారు పది సంవత్సరాలు రైతుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం చేస్తున్న పథకాలు చూసి స్ఫూర్తి పొందాను. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్, మిషన్ భగీరథ లాంటి పథకాలు ఎక్కడా లేవు. గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని బిఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేస్తాను అని అన్నారు. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాట్లాడుతూ మా పార్టీలో చేరిన ఉపసర్పంచ్ కు స్వాగతం. కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా బలోపేతం జరుగుతోంది. ఉపసర్పంచ్ గారు గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలి. రానున్న రోజుల్లో గ్రామానికి నిధులు తెచ్చే బాధ్యత మాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి సంజీవరెడ్డి వార్డు సభ్యులు ఉప సర్పంచులు సింగిరెడ్డి సుభాష్ రెడ్డి పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ లో చేరిన ఉపసర్పంచ్ ను గ్రామస్తులు, కార్యకర్తలు టపాకాయలు కాల్చి స్వాగతించారు.

# కూనారం ఆర్ఓబీ పనులు జూలై నెలాఖరులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రతి ఓటరు తో ఎన్యూమరేషన్ ఫారాలు నింపించి డిజిటలైజేషన్ పూర్తి చేయాలి
- ఫారాలు నింపడంలో ప్రజలకు పూర్తి సహకారం అందించాలి

పెద్దపల్లి ప్రతినిధి, జూలై-13 ప్రజాజ్యోతి: కూనారం రైల్వే ఫ్లైఓవర్ (ఆర్ఓబీ) నిర్మాణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయకుండా వేగవంతంగా పూర్తి చేసి జూలై నెలాఖరులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి జిల్లాలోని కూనారం రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 30వ వార్డులో డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, కూనారం ఆర్ఓబీ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా పనులు కొనసాగాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బి శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి పనుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని క్షేత్రస్థాయిలోనే వెంటనే పరిష్కరించాలని, జూలై నెలాఖరులోగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను ఈ నెల 18వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రతి ఓటరిని చైతన్యపరిచి ఎన్యూమరేషన్ ఫారాలు తప్పనిసరిగా నింపించి బీఎల్‌వోలకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు నింపడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అధికారులు, సిబ్బంది పూర్తి సహకారం అందించాలని తెలిపారు. ఫారాలను తిరిగి బీఎల్‌వోలకు సమర్పించకపోతే ఓటరు నమోదుపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు ఫారాలను తప్పనిసరిగా అందజేసి డిజిటలైజేషన్ పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ భావ్‌సింగ్, ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలి

- పుష్కరాల నాటికి అభివృద్ధి పనుల పూర్తికి కృషి
- మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్

మంథని, జూలై 13 (ప్రజాజ్యోతి): మంథని పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన మున్సిపల్ రోడ్డు విస్తరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం కూల్చివేత కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ, సహకారంతో బ్రిడ్జి నుంచి డిపో వరకు, అలాగే డిపో నుంచి పోచమ్మవాడ లింక్ రోడ్డు వరకు ప్రజల సౌకర్యార్థం 90 అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా తమ భవనాన్ని స్వచ్ఛందంగా తొలగించేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ముస్కుల



సురేందర్ రెడ్డి, ముస్కుల జనార్ధన్ రెడ్డిలను ఆయన అభినందించారు. ఇదే విధంగా మిగిలిన ప్రజలు కూడా పట్టణ అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ మార్కెట్, నాన్-వెజ్ మార్కెట్, స్మశానవాటికతో పాటు పలు అభివృద్ధి పనులను రానున్న పుష్కరాల నాటికి పూర్తి చేయడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. మంథని సమగ్ర అభివృద్ధికి ప్రజలందరూ మున్సిపాలిటీకి, పాలకవర్గానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మంథని జేఎన్టీయూహెచ్ లో సింగరేణి 7 సీట్ల భర్తీ



రామగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి): సింగరేణి యాజమాన్యంతో మంథని జేఎన్‌టీయూకు ఉన్న ఒప్పందం మేరకు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు సూపర్ న్యూమరరీ కోటా కింద సీట్ల కేటాయింపు ప్రక్రియ సోమవారం నిర్వహించారు. కళాశాలలో జరిగిన కౌన్సెలింగ్‌లో సింగరేణి ఉద్యోగుల పిల్లలు మొత్తం ఏడు సీట్లు దక్కించుకున్నారు. ఒప్పందం ప్రకారం ప్రతి బ్రాంచ్‌లో కార్మికుల పిల్లలకు 50 శాతం, అధికారుల పిల్లలకు 5 శాతం సీట్లను కేటాయించారు. మొత్తం 36 సీట్లకు గాను 22 మంది కార్మికుల పిల్లలు, ఒక అధికారి కుమారుడు దరఖాస్తు చేసుకోగా, కౌన్సెలింగ్‌కు తొమ్మిది మంది కార్మికుల పిల్లలు హాజరై ఏడు సీట్లు పొందారు. వీరిలో సీఎస్ఎంలో నాలుగు, మైనింగ్‌లో రెండు, ఈఈఈలో ఒక సీటు కేటాయించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సెలింగ్‌లో జేఎన్‌టీయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎస్. రమేష్‌కుమార్, ఎస్. రామకృష్ణ, ఆర్జీ-3 జీఎం ఎం. రాంమోహన్, కార్పొరేట్ పర్సనల్ ఏజీఎం జి. రాజేంద్రప్రసాద్, హెచ్ఆర్డీ డీజీఎం మదన్‌మోహన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### మాజీ ఎంపీపీ . సర్పంచ్.



కాల్వ శ్రీరాంపూర్ జూలై 13 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని . జాఫర్ఖాన్పేట్ గ్రామంలో . సర్పంచ్ జోష్ణ శ్రీనివాస్ తో . కలిసి మాజీ ఎంపీపీ గోపోగాని సారయ్య గౌడ్ సోమవారం రోజున సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు డ్రెస్సుల పంపిణీ



ధర్మారం, జూలై 13 (ప్రజాజ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రామయ్యపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు డ్రెస్సులను గ్రామ సర్పంచ్ మూల మంగ మల్లేశం గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం ,పోషకాహారం, విద్యపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గట్టమ్మ, పంచాయతీ కార్యదర్శి శైలజ రాణి, అంగన్వాడీ టీచర్ పుష్పలత, ఏఎన్ఎం రాజేశ్వరి ,ఆశా కార్యకర్త తిరుమల, నాయకులు సంతోష్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబ సభ్యులు లేబర్ కార్డులు తీసుకోవాలి

– సర్పంచ్ దార రాజ్ కుమార్



ధర్మారం,జూలై 13(ప్రజాజ్యోతి న్యూస్):లేబర్ కార్డు ప్రత్యేక నమోదు శిబిరానికి విశేష స్పందన,పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో ప్రతి అర్హ కుటుంబానికి లేబర్ కార్డు అందించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ రాజ్‌కుమార్ దార ఆధ్వర్యంలో ప్రత్యేక లేబర్ కార్డు నమోదు శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది .కార్యక్రమానికి జిల్లా లేబర్ అధికారి ఎండి రఫీ ముఖ్య అతిథిగా హాజరై లేబర్ కార్డుల ప్రాధాన్యతను వివరించారు. అసంఘటిత రంగ కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు లేబర్ కార్డు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామంలోని అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజ్‌కుమార్ దార మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి లేబర్ కార్డు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులకు గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వీఓఏలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణిలో సమ్మె నోటీసుపై ఏఐటీయూసీ గేట్ మీటింగ్



రామగిరి, జూలై 13 (ప్రజాజ్యోతి): సింగరేణి ఆర్జీ–3 ఏరియాలోని ఓసీపీ–2లో సోమవారం ఉదయం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించి కార్మికుల సమస్యలపై యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన విషయాన్ని నాయకులు వెల్లడించారు. పిట్ సెక్రటరీ మంద సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్‌కుమార్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై. వి. రావు, వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి, బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి హాజరై కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధి, కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రతకు సంబంధించిన పలు కీలక డిమాండ్లతో యాజమాన్యానికి సమ్మె నోటీసు అందజేసినట్లు తెలిపారు. సంస్థలో ఉపాధి అవకాశాలు పెంచేందుకు కొత్త బొగ్గు గనులను వెంటనే ప్రారంభించాలని, వేజ్‌బోర్డు అమలుకు అడ్డంకిగా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ. 54 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్మికుల మారు పేర్ల (నేమ్ ట్రాన్స్‌ఫర్) సమస్యను తక్షణమే పరిష్కరించడంతో పాటు కార్మికులకు స్వంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గనుల్లో పనులు అంతరాయం లేకుండా సాగేందుకు అవసరమైన యంత్రాల స్పేర్ పార్ట్స్, పనిముట్లు, భద్రతా పరికరాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, సింగరేణి భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఎల్పీ పిట్ సెక్రటరీ గంగాధర్, జీఎం చర్చల కమిటీ ప్రతినిధులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు, సేఫ్టీ కమిటీ, వర్క్ కమిటీ సభ్యులు, క్యాంటీన్, టెంపుల్ కమిటీ సభ్యులు, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు...

# చామనపల్లిలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

– చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన సర్పంచ్



ధర్మారం,జూలై 13 (ప్రజాజ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలోని ఎంపీయూపీఎస్ పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ తిరుపతి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు పాల్గొని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరూ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల నివారణ ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, శారీరక మరియు మానసిక ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిగుళ్ల కవిత సతీష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ తిరుపతి, ఉపాధ్యాయులు,ఆశా వర్కర్ సరోజన పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



ముస్తాబాద్, జులై 13 (ప్రజా జ్యోతి ): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ ప్రాథమిక పాఠశాల, నవజ్యోతి పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ, పిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం ప్రతి సంవత్సరం ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని, దీని వల్ల పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి (ఏఎన్ఎం), రాజనర్సమ్మ (ఏఎన్ఎం), మంజుల (ఆశా), ఏర్పుల జ్యోతి (ఆశా), అనురాధ (ఆశా) పాల్గొని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

# అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ



కరీంనగర్ టౌన్, జులై 13 (ప్రజాజ్యోతి ) ఆరోగ్యకరమైన జీవితం ప్రతి ఒక్కరి హక్కు అని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యార్థులు తమ కార్యకలాపాలను ఉత్సాహంగా నిర్వహించగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నరేందర్ రెడ్డి విద్యార్థులకు మాత్రలను అందజేసి, నులి పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. నులి పురుగు నివారణ మాత్రలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని, సంవత్సరానికి రెండుసార్లు ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా శరీరంలోని నులి పురుగుల సమస్యను నివారించవచ్చని అన్నారు. నులి పురుగుల వల్ల పిల్లల్లో ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం, చదువుపై ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు ఈ మాత్రలు తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు కాపాడుకోవాలంటే ప్రతి ఓటరూ నమోదు పూర్తి చేయాలి.

## – కమ్మరిఖాన్‌పేట సర్పంచ్ మహేష్



ధర్మారం, జూలై13(ప్రజా జ్యోతి న్యూస్): పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కమ్మరిఖాన్‌పేట గ్రామంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (రా×=) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు సులభంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పూర్తి చేసుకునేలా అధికారులు, సిబ్బంది సహకారంతో ఈ హెల్ప్ డెస్క్ పనిచేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా రా×= కార్యక్రమంలో పాల్గొని తమ ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, చేర్పులు పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు చివరి తేదీ వరకు వేచి చూడకుండా వెంటనే తమ వివరాలను పరిశీలించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. హెల్ప్ డెస్క్ వద్ద ఓటర్లకు అవసరమైన దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, నమోదు ప్రక్రియపై అధికారులు అవగాహన కల్పించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి ఈ కార్యక్రమం గురించి సమాచారం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, బీఎల్‌వోలు (దీూాలు), ఆశా వర్కర్లు, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొని ఓటర్లకు అవసరమైన సూచనలు అందించారు.

# జలాభిషేక మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

## – చిగురు నరేష్ సర్పంచ్




ముస్తాబాద్, జూలై 13 ( ప్రజా జ్యోతి ):బంధనకల్ గ్రామంలోని గ్రామదేవతలకు, కులదేవతలకు మరియు స్వయంభువుగా వెలసిన దేవుళ్లకు గ్రామ ప్రజలందరి సహకారంతో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన జలాభిషేక మహోత్సవం విజయవంతంగా పూర్తయిందని బంధనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ తెలిపారు. ఈ పుణ్యకార్యాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన పాలకవర్గ సభ్యులకు గ్రామ పెద్దలకు, నాయకులకు, ప్రముఖులకు, గ్రామ ప్రజలందరికీ, అన్ని కుల సంఘాల ప్రతినిధులకు, అన్ని మతాల సోదర సోదరీమణులకు, యువతకు, మహిళా నాయకులకు, మహిళా సంఘాల సభ్యులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులకు, యువజన సంఘాల సభ్యులకు, దాతలకు, ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామదేవతల కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

# పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహణ



ముస్తాబాద్, జులై13 (ప్రజా జ్యోతి ):పోతుగల్ (గ్రామీణ ): పిల్లల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఆల్బెండజోల్ (డీవార్మింగ్) మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఆపిజ విద్యార్థులకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన బాల్య నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నూలిపురుగుల నివారణ మాత్రల వల్ల పిల్లల్లో రక్తహీనత తగ్గడంతో పాటు శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి చిన్నారి ఈ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ల ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. భోజనానికి ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు శుభ్రంగా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా నూలిపురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆపిజ, స్థానిక వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న గ్రామ పంచాయతీ, వైద్యశాఖ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.

# వర్షాభావ పరిస్థితుల దృశ్య రైతులకు అవగాహన కార్యక్రమం



చొప్పదండి, జూలై 13 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం వెదురుగట్ట, రాగంపేట, గుమ్లాపూర్, కాట్నేపల్లి గ్రామాలలో రైతులకు వర్షాభావం పరిస్థితుల దృశ్య సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎల్నినో ప్రభావం వలన మండలంలో సాధారణ వం-షపాతం కంటే తక్కువగా వర్షపాతం నమోదయిందని తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఎల్నినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందన్నారు. అధిక ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉందని, నేలలో తేమ తగ్గి చెరువులలో, బావులలో, బోరుల్లో నీటి నిలువలు తగ్గుతాయని పేర్కొన్నారు. వరిని కేవలం పంటకు సరిపడా నీటి సౌకర్యం ఉన్న భూముల్లోనే సాగు చేయాలనీ, వర్షాధార ప్రాంతాల్లో తక్కువ నీటితో పెరిగే స్వల్పకాలిక పంటలు వేసుకోవాలని సూచించారు. ఆగస్ట్ 1 నుంచి 15 వరకు కంది, అలసంద, ఉలవలు, నువ్వులు పంటలు వేసుకోవచ్చునని తెలిపారు. నేలలో నీటి పొదుపు పద్ధతులు పాటించాలని, నీటి ఎద్దడిని తట్టుకుని తక్కువ కాలంలో కోతకు వచ్చే పంటలు ఎంపిక చేసుకోవాలని చెప్పారు. సమావేశం లో మండల వ్యవసాయ అధికారి మమత, ఏ ఈ ఓ లు రమ్య జ్యోత్స్న, కవిత, సంపత్, భావన, యోగేస్వర్, సర్పంచ్ లు శ్రీనివాస్, శారద, రాజేశం, ఉపసర్పంచ్ ఏవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

## – సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ



కొనరావుపేట, జూలై.13(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసినట్లు సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ, తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పిల్లలు నులిపురుగుల నివారణ కోసం ప్రతి ఏటా ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని దీనివల్ల పోషకాహార లోపం రక్తహీనత వంటి సమస్యలను నివారించడంతో పాటు పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ,ఆశా వర్కర్, పంచాయతీ కార్యదర్శి మనిషా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గట్టేపల్లిలో ఎస్ఐఆర్ పరిశీలన



సుల్తానాబాద్, జూలై13 (ప్రజా జ్యోతి ): సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సోమవారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, తహసీల్దార్ బషీరుద్దీన్ పరిశీలించారు. ఓటరు నమోదు ప్రక్రియను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి దేవేందర్, గ్రామస్థాయి అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దుక్కి సిద్ధం నీళ్లు కరువు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్న అన్నదాత,



శంకరపట్నం: జులై 13 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం వానాకాలం సీజన్‌లో వరి నాట్లు వేసేందుకు సిద్ధమైన శంకరపట్నం మండల రైతులకు వర్షాలు మొహం చాటేస్తున్నాయి. దీంతో దున్నారు దుక్కులు బీటలు వారి ఎండిపోతున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు సుమారు 100 లా ఎకరాల్లో దుక్కులు దున్నారు. ట్రాక్టర్ కిరాయి, డీజిల్‌కు వేల రూపాయలు ఖర్చు చేశారు. కానీ జూన్ నుంచి ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షం పడకపోవడంతో నారుమళ్లు వేయలేకపోతున్నారు. దున్నిన భూములు గట్టిగా మారి మళ్లీ దున్నాల్సిన పరిస్థితి వచ్చింది.రైతు మాట్లాడుతూ నెల రోజుల క్రితమే దుక్కి దున్నించాం. ఎకరాకు 3500 రూపాయలు ఖర్చు అయ్యింది. నారు పోయడానికి కూడా నీళ్లు లేవు. ఇప్పుడు వర్షం రాకపోతే మళ్లీ దున్నించాలి. అప్పులు ఎక్కడి నుంచి తెచ్చి పెట్టుబడి పెట్టాలో అర్థం కావడం లేదుఅని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే టైంకి నాట్లు పూర్తయ్యాయి. ఈసారి వర్షం లేక వరి వేయలేకపోతున్నాం. బావిలు. బోర్లు లో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నది ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి, రైతులు ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని, రుణాలకు వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## సిరిసిల్ల లో పర్యటించిన గనులు భూగర్భ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి



రాజన్నసిరిసిల్ల ప్రతినిధి జులై13 (ప్రజా జ్యోతి) రాష్ట్రగనులు భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సోమవారం సిరిసిల్లలో పర్యటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ మరియు కేటీఆర్ పై తీవ్ర విమర్శలు చేశారు కెసిఆర్ ఎప్పుడూ ఫామ్ హౌస్ లో ఉంటాడని తెలిపారు కన్నేపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని పంపించాలని కేటీఆర్ హరీష్‌రావు చేస్తున్న డిమాండ్ పై స్పందించిన మంత్రి పంపిణీతోనే సాధ్యమైతే బ్యారేజీలు ఎందుకు నిర్మించారని ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రశ్నించారు కేంద్ర కమిటీ నివేదిక వచ్చిన తర్వాత అనుమతులు తీసుకొని రావాలని సూచించారు కవిత లేవనెత్తిన రూ. 1,400 కోట్ల అంశంపై కల్వకుంట్ల కుటుంబం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో కమిషన్ల పరిపాలన సాగిందని ఆరోపించారు. వర్షాభావ పరిస్థితులపై అందరూ కలిసి పరిష్కార మార్గాలు వెతకాలని పిలుపునిచ్చిన మంత్రి, సిరిసిల్లలో 3,500 ఇళ్ల లక్ష్యంలో 2,500 ఇళ్ల నిర్మాణం పూర్తైందని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో బీఆర్ఎస్ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అలాగే ఐటీఐ శిక్షణ పొందిన యువతకు జర్మనీకి చెందిన టామ్ టామ్ సంస్థ ద్వారా సిరిసిల్ల నుంచి సుమారు 100 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

# నేరాల నియంత్రణకు సాంకేతికత వినియోగం పెంచాలి

### – కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



కరీంనగర్, జూలై 13 (ప్రజాజ్యోతి): కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణకు మరింత సమర్థవంతమైన సాంకేతికత వినియోగం చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధికారులను ఆదేశించారు. 2026 తొలి అర్ధవార్షిక నేరాల సమీక్ష సమావేశం సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించారు. 2025, 2026 సంవత్సరాల తొలి ఆరు నెలల నేరాల వివరాలను సీపీ సమీక్షించి,నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించాలని, నిర్ణీత గడువులోగా చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ప్రతి కేసును శాస్త్రీయ పద్ధతుల్లో దర్యాప్తు చేసి, నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. ఆస్తి సంబంధిత నేరాల్లో చోరీకి గురైన సొత్తును త్వరగా రికవరీ చేసి బాధితులకు అందించాలని ఆదేశించారు. పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్‌సీఆర్‌పీ ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. మొబైల్ చోరీల నియంత్రణకు సీఈఐఆర్ పోర్టల్ వినియోగాన్ని పెంచాలని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాల ఛేదనకు చర్యలు తీసుకోవాలని,సీసీ కెమెరాల ఏర్పాటు,జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్‌స్పాట్‌లను గుర్తించి చర్యలు చేపట్టాలని, హిట్ అండ్ రన్ కేసులపై కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, గ్యాంబ్లింగ్ వంటి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఏసీపీలు శ్రీనివాస్,వెంకటస్వామి, విజయకుమార్,మాధవి,యాదగిరిస్వామి, శ్రీనివాస్ జి, వేణుగోపాల్‌తో పాటు కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామక్య సంఘంలో నిధుల దుర్వినియోగం

### – మహిళా సంఘం నిధులపై వి వో భర్త పెత్తనం
### – ప్రజావాణిలో ఫిర్యాదు చెసిన గ్రామస్తులు

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 13 (ప్రజాజ్యోతి )ముస్తాబాద్ మండలంలోని తూర్కపల్లి గ్రామంలో మహిళా సంఘాల పొదుపు నిధుల నిర్వహణలో అవకతవకలు జరిగాయంటూ తూర్కపల్లి గ్రామ వివో జమున, ఆమె భర్త నగునూరి దుర్గాప్రసాద్‌పై గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు తీవ్ర ఆరోపణలు చేశారు .మహిళలు కష్టపడి పొదుపు చేసిన డబ్బులను బ్యాంకులో జమ చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వాటిని వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా చిట్టీల పేరుతో, చక్రవడ్డీ పేరుతో మహిళల నుంచి డబ్బులు వసూలు చేసి గోల్మాల్ చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా, మహిళా సంఘాల గ్రూపుల ఫారాలు నింపాలంటే ఒక్కో గ్రూపు నుంచి రూ. 200 చొప్పున తప్పనిసరిగా వసూలు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాదాపు 20కిపైగా గ్రూపుల నుంచి ఈ విధంగా అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు మహిళలు పేర్కొంటున్నారు. గతంలో చక్రవడ్డి పేరుతో అధిక దోపిడీకి పాల్పడినట్లు గ్రామస్తులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై బాధితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. మహిళల పొదుపు నిధులు దుర్వినియోగం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వివో జమునను విధుల నుంచి తొలగించి ఆ స్థానంలో ఎస్సీ వర్గానికి చెందిన అర్హత కలిగిన మహిళకు అవకాశం కల్పించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై వివో జమున, ఆమె భర్త నగునూరి దుర్గాప్రసాద్ పై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

## సన్‌షైన్ హాస్పిటల్‌ను తక్షణమే సీజ్ చేయాలి:

### – ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి
### – కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు

కరీంనగర్ కలెక్టరేట్,జూలై 13( ప్రజాజ్యోతి )నగరంలోని సన్‌షైన్ హాస్పిటల్‌లో చట్టపరమైన ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) నాయకులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సదరు ఆసుపత్రిని తక్షణమే సీజ్ చేయాలని ఏఐఎఫ్‌బీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏఐఎఫ్‌బీ నాయకులు బండారి శేఖర్, బద్రి నేత రాజిరెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ సన్‌షైన్ హాస్పిటల్‌లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డీపీఎస్) చట్టాల ఉల్లంఘనలు జరిగినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ నివేదికలో తేలిందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనల ప్రకారం ఆసుపత్రి రిజిస్ట్రేషన్, ఫార్మసీ లైసెన్స్‌లను రద్దు చేయాలని కోరారు. సంబంధిత వైద్యులపై చర్యల కోసం తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్‌కు ఫిర్యాదు పంపించాలని విజ్ఞప్తి చేశారు. సన్‌షైన్ హాస్పిటల్‌లో కనీస ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు లేవని అధికారులు గుర్తించినప్పటికీ కేవలం జరిమానాతో సరిపెట్టడం సరికాదని అన్నారు. ఇలాంటి లోపాలు కొనసాగితే ప్రజల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



# సిఈఐఆర్ తో విశిష్ట విజయాలు సాధిస్తున్న జిల్లా పోలీసులు.

**-76.8% మొబైల్ రికవరీ రేటుతో రాష్ట్రంలో మూడవ సంవత్సరం మొదటి స్థానం.**
**-13 లక్షల విలువ గల 90 మొబైల్ ఫోన్లు రికవరీ... యజమానులకు అందజేత.**
**-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్.**




రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 13 (ప్రజాజ్యోతి)జిల్లా పోలీసులు మొబైల్ ఫోన్ రికవరీలో 76.8% శాతం మొబైల్ రికవరీ రేటు సాధించి,రాష్ట్రంలో మూడవ సంవత్సరం ప్రథమ స్థానంలో నిలవడం జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ,సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించిన తీరుకు నిదర్శనమని జిల్లా ఎస్పీ మహేష్.బి. గితే తెలిపారు.సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ రికవరీ మేళాలో జిల్లాలో గత కొన్ని రోజుల నుండి పోయిన,చోరీకి గురైన సుమారు 13లక్షల రూ.విలువ గల 90 ఫోన్ల ఆచూకీ మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి రికవరీ సంబంధిత మొబైల్ ఫోన్ల యజమనులకి అందజేయడం జరిగింది.
ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ లేనిదే ఒక చిన్న లావాదేవీ కూడా చేయలేని, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్ వంటివి మొబైల్లో సేవ్ చేసి పెట్టుకుంటారని తెలిసిన నేరగాళ్లు మొబైల్ దొంగిలించి,వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే,గూగుల్ పే తదితర మధ్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.

**ప్రజలకు ముఖ్యగమనిక.**
సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే వారు తప్పనిసరిగా సంబంధిత మొబైల్ షాప్ యజమాని నుండి బిల్లు లేదా రసీదు తీసుకోవాలని,తక్కువ ధరకు లభిస్తుందని భావించి,దొంగిలించబడిన ఫోన్ అని తెలియక కొనుగోలు చేసిన అమాయక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దొంగిలించబడిన మొబైల్ ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు..మొబైల్ ఫోన్ అమ్మలనుకునే వారు తప్పని సరిగా సంబంధిత కంపెనీలకు ఎక్స్చేంజ్ , విక్రయించాలే తప్ప తెలియని వ్యక్తులకు లేదా అనధికారికంగా మొబైల్ షాపులకు విక్రయించవద్దని, ఇటువంటి మొబైల్ ఫోన్లు సైబర్ నేరాలకు వినియోగించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా జిల్లాలో పోయిన మొబైల్ ఫోన్స్ రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్ ,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్ లను జిల్లా ఎస్పీప్రత్యేకంగా అభినందించారు
పోయిన మొబైల్ ఫోను మళ్లీ దొరకదనుకున్న మొబైల్ ఫోన్ జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంబంధిత బాధితులు జిల్లా ఎస్పీ గారికి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ సురేష్, ఐటి కోర్ ఎస్.ఐ కిరణ్ కుమార్, ఆర్.ఐ యాదగిరి,కానిస్టేబుల్ రాజాతిరుమలేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని, కాటారంలో మన ఊరు మన వద్దకే కోచింగ్ సెంటర్లు

**– రేపటి నుంచి ప్రారంభించే ఉచిత కోచింగ్ సెంటర్లను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోండి**
**– రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**మంథని, జూలై 13 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న పేద విద్యార్థుల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి కోచింగ్ సెంటర్లను రెండోసారి మంథని, కాటారంలో ఏర్పాటు చేయబోతున్నట్లు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.గత సంవత్సరంలో నిర్వహించిన మాదిరిగానే రెండు నెలలు పాటు మంథని, కాటారం హెడ్ క్వార్టర్స్ లో ముత్తారం, రామగిరి, కమాన్ పూర్, పాలకుర్తి, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, మలహర్ రావు, పలిమెల ఇతర మండలాలతో పాటు పెద్దపల్లి, భూపాల్ పల్లి జిల్లాలోని చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగాల పోటీపరీక్షలకు వారి నైపుణ్యాన్ని పెంచడానికి శ్రీ విశ్వ అకాడమీ కోచింగ్ సెంటర్లను మంథని/ కాటారంలో ఏర్పాటు చేయబోతున్నమని, అనేక సంవత్సరాలుగా అనుభవం కలిగిన హైదరాబాద్ లెక్చరర్ల సారథ్యంలో కోచింగ్ సెంటర్లు నిర్వహించబడుతయని తెలిపారు. ఈనెల 15 నుంచి రెండు నెలలపాటు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తారన్నారు. కోచింగ్ తీసుకోవాలనుకునే నిరుద్యోగులు మంథని, కాటారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు ఫారం తీసుకొని రెండు ఫోటోలు ఆధార్ కార్డు జిరాక్స్ వారి విద్యాపరమైన సర్టిఫికెట్లు జతపరిచి క్యాంపు కార్యాలయంలో అందజేయాలన్నారు. ప్రతి ఒక్క నిరుద్యోగ యువతీ యువకులు ఉచిత కోచింగ్ సెంటర్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉన్న ఊరికి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు.




# నీటి సంరక్షణ -- మన బాధ్యత సెల్ఫీ పాయింట్ ఆవిష్కరణ...

**– మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా...**




**సిరిసిల్ల టౌన్ జూలై 13(ప్రజాజ్యోతి):**నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ మన బాధ్యత సెల్ఫీ పాయింట్‌ను మున్సిపల్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఖదీర్ పాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించి, భవిష్యత్ తరాల కోసం నీటి వనరులను సంరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు తీసుకొని, నీటి సంరక్షణ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుద్దాల గ్రామస్తునికి నాలుగు లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు.

**కోనరావుపేట, జూలై.13 (ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన మాసం ప్రశాంత్, తండ్రి చెన్నయ్య , అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొగ వైద్యం ఖర్చుల నిమిత్తం కొరకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, 4 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేశారు. మంజూరు కి సహకరించిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , మరియు కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షులు మానుక సత్యం,లకు అతడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


CHIEF MINISTER'S OFFICE

## మంథని బాలికల జెడ్పిహెచ్ఎస్ లో స్పోర్ట్స్ పై అవగాహన

**మంథని, జూలై13 (ప్రజాజ్యోతి):** మంథని ప్రభుత్వ జిల్లా పరిషత్ జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో సోమవారం విద్యార్థిని విద్యార్థులకు స్పోర్ట్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో పెద్దపల్లి జిల్లా మంథని జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో స్పోర్ట్స్ నాలెడ్జ్ ఆన్ వీల్స్ అనే కార్యక్రమం లో భాగంగా పెద్దపల్లి జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుమలత అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. బాస్కెట్‌బాల్ కోచ్ విశాల్, ఫుట్‌బాల్ కోచ్ రహీం, స్విమ్మింగ్ కోచ్ తిరుపతి, ఫిజియో రాహుల్, సీనియర్ ఆటగాడు అభిషేక్, ప్లేయర్స్ కి వార్మప్, కూలింగ్ వ్యయమాల పైనా ప్లేయర్స్ కి గాయాలు కాకుండా ఏ విధంగా వ్యాయామం చేయలో వివరించారు, ఈ కార్యక్రమంలో , జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి, పీడీ కొమురోజు శ్రీనివాస్, పీడీ, పీఈటీ లు పాల్గొన్నారు



# భీమారంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం.



**భీమారం మండలం,జూలై 14,(ప్రజాజ్యోతి).** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా భీమారం గ్రామంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చెక్కపెల్లి స్వాతి--సంజీవ్ మరియు ఉప సర్పంచ్ పరమేశ్వర్ పాల్గొని చిన్నారులకు అల్బెండాజోల్ (ూశ్రీఎవఅఝఓశీశ్రీవ) మాత్రలు పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండాజోల్ మాత్రలను అందజ ేశారు. నులిపురుగుల నిర్మూలన ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు ఇది దోహదపడుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుష్పలత, ఎం.ఎల్.హెచ్.పి. సిద్ధార్థ, గ్రామ కార్యదర్శి స్వప్న, ఏఎన్ఎం సుమలత, అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆశా కార్యకర్త సంధ్య, ఆయమ్మలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మారేడు పల్లి శివారులో రోడ్డు ప్రమాదం

**వ్యక్తి మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు,**



**ఎండపల్లి, జులై 13, ప్రజా జ్యోతి** మండలంలోనీ మారేడుపల్లి గ్రామ శివారులోని రాజారాం పల్లి గోదావరిఖని రహదారిపై సోమ వారం జరిగిన రోడ్డు ప్రమాద ంలో వ్యక్తి మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామానికి చెందిన దర్శనాల మల్లయ్య తన భార్యను వ్యవసాయ పనుల కోసం పొలం వద్ద దింపి ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా, ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మల్లయ్య తలకు తీవ్ర గాయాలు కాగా తక్షణమే స్థానికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు సమాచారం. కాగా మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఉపాధ్యాయుడికి కూడా తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారనీ ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.



# బీజేపీ నాయకులను, బిల్డర్స్ అసోసియేషన్ నమ్మడం అవివేకం

**– తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్**



**కరీంనగర్ కలెక్టరేట్, జులై 13 (ప్రజాజ్యోతి )** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం పేరుతో బీజేపీ నాయకులు చేస్తున్న ప్రకటనలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9 నుంచి 14 వరకు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నిర్మాణ రంగంలో రేట్లు పెంచాలని బిల్డర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపునకు కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీఐటీయూ పరోక్ష మద్దతు తెలిపిందన్నారు. అయితే బంద్‌లో భాగంగా నిర్వహించిన ర్యాలీ, ధర్నాలో బీజేపీ మేయర్, డిప్యూటీ మేయర్ పాల్గొని కార్మికులకు అనుకూలంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. నగరంలో నిర్మాణ అనుమతులు, ఇసుక, కంకర తదితర అంశాల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల కేంద్ర సంక్షేమ చట్టం--1996, వెల్ఫేర్ సెస్ చట్టం--1998లను నిర్వీర్యం చేసి నాలుగు లేబర్ కోడ్స్‌లో విలీనం చేసిన ఘనత కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిదేనని ఎడ్ల రమేష్ విమర్శించారు. సెస్ వసూళ్లను బలహీనపరిచి, కార్మికుల సంక్షేమానికి నష్టం కలిగించే చర్యలు చేపట్టారని ఆరోపించారు. కార్మిక సంఘాల హక్కులను పరిమితం చేసే విధంగా, సమ్మెలపై ఆంక్షలు విధించేలా లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని అన్నారు. వీటికి వ్యతిరేకంగా సీఐటీయూతో పాటు 12 కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిం చినప్పటికీ స్పందించని బిల్డర్స్ అసోసియేషన్ ప్రస్తుతం రాజకీయ ప్రయోజనాల కోసం బంద్ నిర్వహించడం సరికాదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు బీజేపీ ప్రభుత్వ వైఖరిని గుర్తించి ఖండించాలని, కార్మికుల సంక్షేమ పథకాల పరిరక్షణ, లేబర్ కోడ్స్ రద్దు వంటి డిమాండ్లతో ఈ నెల 20న నిర్వహించనున్న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎడ్ల రమేష్ పిలుపునిచ్చారు.

# ఆప్ జిల్లా అధ్యక్షుడి అరెస్ట్

**– ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:**

**– సర్దార్ రణధీర్ సింగ్ రాణా**



**కరీంనగర్ కలెక్టరేట్, జులై 13( ప్రజాజ్యోతి )** తెలంగాణలో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని నిరసిస్తూ ముఖ్యమంత్రి నివాస ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సర్దార్ రణధీర్ సింగ్ రాణాను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కరీంనగర్‌లోని ఆయన నివాసం వద్ద టూ టౌన్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకుని కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రణధీర్ సింగ్ రాణా మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రాష్ట్రానికి పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని కోరారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అలాంటి శాంతియుత కార్యక్రమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన వారిని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖను డిమాండ్ చేశారు. ప్రజల గొంతును అరెస్టులతో అణచివేయలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని రణధీర్ సింగ్ రాణా తెలిపారు.

# జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**మంథని, జూలై 13 (ప్రజాజ్యోతి):** జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలను మంథని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రాంగణం, ప్రభుత్వ హైస్కూల్ (కాలేజ్ గ్రౌండ్) లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మారుపాక నిహారిక హాజరై విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. బాలికల పాఠశాలలో ఉన్న పెద్ద చెట్టు కొమ్మలు విరిగే ప్రమాదం ఉందని ఉపాధ్యాయులు తెలియజేయగా, ఆ చెట్టును తక్షణమే తొలగించే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేలా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్మన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, బాలుర ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సురేష్, భరత్ రెడ్డి, పిడి కొమురోజు శ్రీనివాస్ ఎంఎల్ హెచ్ పి శంకరమ్మ, సిహెచ్ పి మేరీ సపూర్ణ, డా. విజయ్, ఎం పీ హెచ్ సీఓ శ్రీనివాస్, ఎంఎల్ హెచ్ పి శ్రావణి, ఏఎన్ఎం శ్వేత, హెల్త్ అసిస్టెంట్ దామోదర్, ఆశా వర్కర్లు, ప్రజాప్రతినిధులు జంబోజు సమ్మయ్య, లైశెట్టి రాజులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం ఎదురుచూపులు... విలవిలలాడుతున్న రైతన్నలు

**మేడిపల్లి జులై 13 ప్రజాజ్యోతి** ఖరీఫ్ సీజన్ జోరుగా సాగాల్సిన వేళ మండల వ్యాప్తంగా వర్షాభావం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఆకాశంలో మేఘాలు కనిపిస్తున్నా వర్షం మాత్రం కురవకపోవడంతో రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే పొలాల్లో వేసిన విత్తనాలు మొలకెత్తకపోగా, కొన్నిచోట్ల నాటిన పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయి.వర్షాలు కురుస్తాయనే ఆశతో అప్పులు చేసి విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసిన రైతులు ఇప్పుడు ఆందోళనలో మునిగిపోయారు. పొలాల్లో వ్యవసాయ పనులు నిలిచిపోగా, ఎండ తీవ్రతతో నేలలు బీటలు వారుతున్నాయి. చెరువులు, కుంటలు నిండకపోవడంతో బోర్లపై ఆధారపడుతున్నా, వాటిలోనూ నీటి మట్టం క్రమంగా తగ్గుతోంది.రైతులు ప్రతిరోజూ వాతావరణాన్ని గమనిస్తూ “ఈరోజైనా వర్షం కురుస్తుందా?” అనే ఆశతో ఆకాశం వైపు చూస్తున్నారు. రైతుల ఆవేదన చూసిన మండల ప్రజలు కూడా త్వరలోనే విస్తారంగా వర్షాలు కురిసి పంటలు గట్టెక్కాలని, అన్నదాత కష్టాలు తీరాలని కోరుకుంటున్నారు. వర్షాలు ఆలస్యమైతే ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చిన్న వయసులోనే అరుదైన గౌరవం..

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బర్ల సూరి..
- జువ్వడి నేతృత్వంలో బర్ల సూరికి కీలక బాధ్యతలు..



**మెట్‌పల్లి, జూలై 13, ప్రజా జ్యోతి:** కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి మున్సిపాలిటీ 3వ వార్డుకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు బర్ల సూరిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ “టీపీసీసీ” జగిత్యాల జిల్లా జనరల్ సెక్రటరీ (ప్రధాన కార్యదర్శి)గా నియమించింది. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, అహర్నిశలు చేస్తున్న సేవలు, మరియు సత్ప్రవర్తనను గుర్తించి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వడి నర్సింగరావు నేతృత్వంలో అధిష్ఠానం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే బర్ల సూరి ఇంత చిన్న వయసులోనే జిల్లా స్థాయి పదవిని కైవసం చేసుకోవడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు ఆయనను కలిసి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు జువ్వడి నర్సింగరావుకి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వానికి బర్ల సూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు స్థాయి నుంచి తనను గమనించి జిల్లా స్థాయిలో ఈ గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కష్టపడతానని, కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో తార స్థాయికి చేరవేర్చడమే తన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి, పార్టీ శ్రేణుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో ఉంటానని బర్ల సూరి స్పష్టం చేశారు.

# మానవ సేవే మాధవ సేవ -- రక్తదానం మహాదానం




జగిత్యాల రూరల్ జూలై 13 (ప్రజా జ్యోతి) జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆసుపత్రిలో తీవ్ర రక్తహీనత (హీమోగ్లోబిన్ 5.5)తో చికిత్స పొందుతున్న దొనకొండ దుబ్బరాజమ్మ (45)కు అత్యవసరంగా దీం రక్తం అవసరమని తెలుసుకున్న తాటిపెల్లి గ్రామానికి చెందిన బొలిశెట్టి రాజేశ్ వెంటనే స్పందించి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.తాను దివ్యాంగుడైనప్పటికీ, ఇతరుల ప్రాణాలను కాపాడాలనే సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు ప్రశంసించారు. రాజేశ్ గతంలో కూడా అనేకసార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసి పలువురికి ప్రాణదాతగా నిలిచారు.రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని వైద్యులు పేర్కొంటున్నారు. రక్తదానం ద్వారా ఒక కుటుంబానికి కొత్త ఆశను అందించవచ్చని వారు తెలిపారు.ఈ సందర్భంగా దొనకొండ దుబ్బరాజమ్మ కుటుంబ సభ్యులు బొలిశెట్టి రాజేశ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అవసర సమయంలో స్పందించి అమూల్యమైన రక్తాన్ని దానం చేసి ప్రాణరక్షణకు తోడ్పడినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి సమాజ సేవలో భాగస్వాములు కావాలని ప్రజాజ్యోతి ద్వారా విజ్ఞప్తి చేయబడింది. “ఒక చుక్క రక్తం -- ఒక ప్రాణానికి ఆశ,ఒక రక్తదాత -- ఎన్నో కుటుంబాలకు భరోసా.”

# ధర్మారం పాఠశాలలో జాతీయ నట్టల నివారణ కార్యక్రమం నిర్వహణ



**కోరుట్ల రూరల్,జూలై 13 (ప్రజాజ్యోతి):**జాతీయ నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా ధర్మారం ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దొడ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, చిన్నారులు నట్టల సమస్య నుంచి రక్షణ పొందేందుకు ప్రభుత్వం చేపట్టిన జాతీయ నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన బాలలే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు.

ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమన్వయంతో విద్యార్థులకు డీవార్మింగ్ మాత్రలు పంపిణీ చేసి వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడికి ఎమ్మెల్యే అండ

## రూ.5 లక్షల ఎల్ఓసీతో ప్రాణభరోసా



**కొడిమ్యాల, జూలై 13,(ప్రజాజ్యోతి):** ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ దావూద్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే దృష్టికి చేరింది.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆలస్యం చేయకుండా స్పందించి, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) మంజూరు చేయించారు. సోమవారం బాధితుడి కుటుంబ సభ్యులకు స్వయంగా ఎల్ఓసీ పత్రాలను అందజేసి ధైర్యం చెప్పారు.అత్యవసర సమయంలో ఎమ్మెల్యే అందించిన సహాయంతో చికిత్సపై ఆశలు చిగురించాయని కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కష్టాన్ని గుర్తించి వెంటనే స్పందించి వైద్య సహాయం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీసీ కెమెరాలను ప్రారంభించిన సీఐ లక్ష్మీనారాయణ



(కోరుట్ల రూరల్ ,ప్రజా జ్యోతి, జూలై 13) కోరుట్ల మండలంలోని సర్పరాజ్ పూర్ గ్రామంలో కోరుట్ల సీఐ కే.లక్ష్మీనారాయణ 12 సీసీ కెమెరాలు ప్రారంభించారు ఈ సందర్భంగా గ్రామస్తులను అభినందించారు గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి సహకరించిన గ్రామస్తులందరికీ మరియు సర్పంచి రాజ్ కుమార్ మరియు గ్రామ యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సీసీ కెమెరాలు యొక్క ఉపయోగం దాని ప్రాధాన్యత గురించి తెలియజేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల ఎస్సై ఎ.చిరంజీవి మరియు సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వర్షాలు కురవాలని ఆంజనేయస్వామికి జలాభిషేకం



భీమారం: జులై 13 ప్రజా జ్యోతి వర్షాలు సకాలంలో కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని జగిత్యాల జిల్లా భీమారం మండలం రాజలింగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాట్నాలపల్లిలో గ్రామస్థులు వాయుపుత్రుడైన శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు.దేశవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండి రైతులకు మంచి దిగుబడులు రావాలని, ప్రజలు సుఖశాంతులతో జీవించాలని భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రార్థించారు. త్రేతాయుగంలో శ్రీరాముడికి దూతగా సేవలందించిన ఆంజనేయస్వామి, ఈ కలియుగంలో కూడా వరుణదేవునికి తమ ప్రార్థనను చేర్చి సకాలంలో వర్షాలు కురిసేలా అనుగ్రహించాలని మొరపెట్టుకున్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గాజుజి చారి, ఉపసర్పంచ్ నేరెళ్ల సంజనా రాజేందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మీరేటి మల్లేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంగ్ర సురేందర్ రావు, కాంగ్రెస్ గ్రామ ప్రధాన కార్యదర్శి జడ అశోక్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లలే బలమైన సమాజానికి పునాది.

### - సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్



భీమారం , జూలై 13, ప్రజా జ్యోతి. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఒద్యాడ్ గ్రామంలో సోమవారం నిర్వహించిన అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు నులిపురుగుల నివారణ ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన బాలబాలికలందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన గ్రామ నిర్మాణానికి ప్రతి కుటుంబం భాగస్వామ్యం కావాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బందికి గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. "ఆరోగ్యవంతమైన పిల్లలే బలమైన సమాజానికి పునాది" అనే సందేశంతో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజానికి చెక్..

- అసాంఘిక శక్తులకు కోరుట్ల పోలీసుల వార్నింగ్..!
- రౌడీషీటర్లు, పోక్సో కేసు నిందితులకు కౌన్సెలింగ్
- మళ్లీ నేరాలకు పాల్పడితే పీడీ యాక్ట్ తప్పదని హెచ్చరిక
- గుండాయిజం, మహిళల వేధింపులు, బెదిరింపులు, భూ--డబ్బు వివాదాలపై ఉక్కుపాదం



కోరుట్ల, జూలై 13 ప్రజాజ్యోతి కోరుట్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కోరుట్ల సీఐ కె. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కోరుట్ల ఎస్ఐ ఎం. చిరంజీవి, మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ సమక్షంలో కోరుట్ల, మేడిపల్లి, కథలాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, అలాగే గతంలో మైనర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుల నిందితులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ కె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. కోరుట్ల సర్కిల్ పరిధిలో గుండాయిజం, రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. రౌడీషీటర్ల కదలికలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు.భవిష్యత్తులో ఎవరైనా భూ వివాదాలు, డబ్బు లావాదేవీల గొడవలు, బెదిరింపులు, దౌర్జన్యాలు, మహిళలపై లైంగిక వేధింపులు, వ్యాపారులు, రియాల్టర్లను బెదిరించడం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. నేరాలకు దూరంగా ఉండి చట్టాన్ని గౌరవిస్తూ ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ పిలుపునిచ్చారు.

## పెంబట్ల దుబ్బరాజేశ్వర స్వామి ఆలయంలో మాసశివరాత్రి వేడుకలు: పోటెత్తిన భక్తులు!

**సోమవారం, ఆరుద్ర నక్షత్రం, మాసశివరాత్రి కలవడంతో పెరిగిన ఆధ్యాత్మిక శోభ**

**భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ**

**పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఈఓ వి. అనూష, పోరండ్ల శంకరయ్య**

సారంగాపూర్, జూలై 13 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండల పరిధిలోని ప్రసిద్ధ పెంబట్ల-కోనాపూర్ శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం మాసశివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈసారి సోమవారం, ఆరుద్ర నక్షత్రం మరియు మాసశివరాత్రి ఒకేరోజు కలిసి రావడంతో ఈ పవిత్ర పర్వదినానికి విశేష ప్రాధాన్యత చేకూరింది. ఈ అరుదైన ఆధ్యాత్మిక యోగాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో పోటెత్తారు.తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని క్యూలైన్లలో వేచి ఉన్నారు. స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక అభిషేక సేవలు మరియు విశేష పూజల్లో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. హరహర మహాదేవ శంభో శంకర స్మరణలతో దేవాలయ ప్రాంగణమంతా మారుమో గింది. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తాదులందరికీ సోమవారం సందర్భంగా ఘనంగా అన్నప్రసాద వితరణ (అన్నదానం) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణ అధికారి వి. అనూష, దేవాలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు పోరండ్ల శంకరయ్య, ఆలయ అర్చకులు మరియు సిబ్బంది కలిసి అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు చేశారు. త్రాగునీరు, క్యూలైన్ల నిర్వహణను పకడ్బందీగా పర్యవేక్షించడంతో భక్తులు ఎలాంటి ఇక్కట్లు లేకుండా ప్రశాంతంగా, క్షేమంగా స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

